ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.12.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పర్యటించనున్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్థాన్‌లో పర్యటనలో భాగంగా ఒక కార్యక్రమంలో పాల్గొంటారు.
3. ఒకే దేశం, ఒకే ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.
4. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిన్న జరిగిన సిఆర్‌డిఏ 43వ సమావేశంలో అమరావతిలో కీలకమైన మౌలిక సదుపాయాలు, ఐకానిక్ ప్రాజెక్టుల కోసం 24 వేల 276 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలను ఆమోదించారు.

PREZ- TELANGANA AND AP

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా, మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి స్నాతకోత్సవానికి హాజరవుతారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన

చేస్తారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు రాష్ట్రపతి గౌరవ చిహ్నాలను కూడా ద్రౌపది ముర్ము ప్రదానం చేస్తారు. రాష్ట్రంలోని ప్రముఖులు, ప్రముఖ పౌరులు, విద్యావేత్తలకు రాష్ట్రపతి నిలయంలో హోమ్ రిసెప్షన్ కూడా నిర్వహిస్తారు.

NSD

REV. PM-JAIPUR

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్థాన్‌లో పర్యటనలో భాగంగా ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా జైపూర్‌లో 46 వేల 300 కోట్ల రూపాయల విలువైన ఇంధనం, రోడ్డు, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేస్తారు. ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు హాజరవుతారు. కాగా ప్రధానమంత్రి ప్రారంభించే ప్రాజెక్టుల్లో నవనెర ప్రాజెక్టు, స్మార్ట్ ఎలక్ట్రిసిటి ట్రాన్స్ మిషన్ నెట్ వర్క్, బిల్డి-జోద్ పూర్-డెగనా రతన్ ఘడ్ సెక్షన్ రైల్వే విద్యుదీకరణ తదితర ప్రాజెక్టులు ఉన్నాయి.

NSD

PRESIDENT- BANQUET SL PREZ

శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిసనాయక గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో విందు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి

భవన్‌కు విచ్చేసిన ప్రముఖులకు, అతని ప్రతినిధి బృందానికి స్వాగతం పలికిన రాష్ట్రపతి, ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించినందుకు దిస నాయకేకు అభినందనలు తెలిపారు. మన దేశ 'సైబర్‌హుడ్ ఫస్ట్' విధానం సాగర్ విజన్‌లో శ్రీలంక ముఖ్యమైన భాగస్వామి అని రాష్ట్రపతి ముర్ము అన్నారు. సన్నిహిత, విశ్వసనీయ భాగస్వామిగా ఉన్న శ్రీలంక ప్రభుత్వం.... స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి భారత్ తన మద్దతును కొనసాగిస్తుందని రాష్ట్రపతి తెలిపారు.

NSD

BILLS- ONE NATION ONE ELECTION

దేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజ్యాంగం 129వ సవరణబిల్లును, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతారు. దేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే ఆలోచన కోసం ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ రాజకీయ పార్టీలు, నిపుణులతో సహా భాగస్వాములందరితో విస్తృత చర్చలు జరిపింది. ఈ బిల్లు ఒకసారి చట్టంగా మారిన తర్వాత రెండు దశల్లో అమలవుతుంది. మొదటి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనుండగా, సార్వత్రిక ఎన్నికల తర్వాత 100 రోజుల్లో పంచాయతీల వంటి

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇదిలావుండగా, ఈ రోజు దిగువ సభకు హాజరుకావాలని బీజేపీ తన లోక్‌సభ సభ్యులందరికీ విప్ జారీ చేసింది.

NSD

LS- EPFO

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఉపాధి కల్పనను పెంచడానికి ప్రభుత్వం 2024-25లో కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించిందని కేంద్రం తెలియజేసింది. 2024-25 మధ్యకాలంలో ఇప్పటివరకు 61 లక్షల మందికి పైగా కొత్త సబ్‌స్క్రైబర్‌లు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ (ఈపీఎఫ్ఓ)లో చేరారని లోక్‌సభలో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2020-21 నుంచి ఏడాదికి ఈపీఎఫ్ఓలో కోటి మందికి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లు చేరుతున్నారని ఆయన వెల్లడించారు.

NSD

JITENDRA SINGH-SHRI

ఆధునిక సాంకేతికతతో సంప్రదాయ విజ్ఞానం మేళవించడం వల్ల భారత్‌కు ఇతరులకన్నా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో విజ్ఞానం, వారసత్వ పరిశోదన కార్యక్రమం (ఎస్‌హెచ్ఆర్ఐ) ఐదేళ్ల వేడుకల సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. సాంప్రదాయ విజ్ఞాన డిజిటల్ గ్రంధాలయం కార్యక్రమం

కింద సాంప్రదాయ విజ్ఞానాన్ని డిజిటలైజ్ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా గుర్తించారు, ఇది దుర్వినియోగం కాకుండా రక్షణ కల్పిస్తూ ప్రపంచ పరిశోధనలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. జీవనోపాధి అవకాశాలతో, ముఖ్యంగా సాంప్రదాయ హస్తకళలు, నైపుణ్యాల ద్వారా శాస్త్రీయ ఆవిష్కరణలను ఏకీకృతం చేయవలసిన అవసరాన్ని కూడా జితేంద్ర సింగ్ వివరించారు.

NSD

AP-AMARAVATI DEVELOPMENT

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిన్న జరిగిన సిఆర్‌డిఎ 43వ సమావేశంలో అమరావతిలో కీలకమైన మౌలిక సదుపాయాలు, ఐకానిక్ ప్రాజెక్టుల కోసం 24 వేల 276 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలను ఆమోదించారు. ఈ సందర్భంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ విలేకరులతో మాట్లాడుతూ.. 103 ఎకరాల్లో 250 మీటర్ల ఎత్తు, మొత్తం 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అసెంబ్లీ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. 42 ఎకరాల్లో 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 55 మీటర్ల ఎత్తుతో 1,048 కోట్ల రూపాయల వ్యయంతో హైకోర్టు భవనాన్ని నిర్మించనున్నారు. 47 అంతస్తుల సాధారణ పరిపాలన శాఖ టవర్ నిర్మాణం 17.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందుకు అదనంగా, 579.5 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి 9,699 కోట్ల రూపాయలు, ట్రంక్ రోడ్లకు 7,794 కోట్ల రూపాయలు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లకు 318 కోట్ల

రూపాయలు కేటాయించారు. వచ్చే వారంలోగా టెండర్లు పిలుస్తామని, జనవరి నాటికి చాలా ప్రక్రియలు పూర్తవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి నిర్మాణాన్ని మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచంలోని మొదటి ఐదు రాజధాని నగరాల్లో ఒకటిగా అమరావతి నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కూడా నారాయణ తెలిపారు.

NSD

INDIA CHINA SPECIAL REPRESENTATIVE MEETING

భారత్-చైనా సరిహద్దు సమస్యపై జాతీయ భద్రతా సలహాదారు, భారత్ ప్రత్యేక ప్రతినిధి అజిత్ దోవల్ రేపు బీజింగ్‌లో ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశాన్ని చైనా ప్రత్యేక ప్రత్యేక ప్రతినిధి, చైనా కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ , పొలిటికల్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశీ వ్యవహారాల మంత్రి వాంగ్ యితో కలిసి నిర్వహిస్తారు. ఈ ఏడాది అక్టోబరు 23న కజాన్‌లో ఇరువురు నేతల మధ్య జరిగిన సమావేశంలో అంగీకరించిన మేరకు సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామరస్యాల నిర్వహణపై ఇద్దరు ప్రత్యేక ప్రతినిధులు చర్చించి సరిహద్దు సమస్యకు న్యాయమైన, సహేతుకమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొంటారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

CYCLONE CHIDO

ఫ్రెంచ్ ద్వీప ప్రాంతమైన మయోట్‌లో, చిడో తుఫాను విస్తృతమైన విధ్వంసం సృష్టించడంతో వందల మంది చనిపోయి ఉంటారని ఆందోళన చెందుతున్నారు. ఈ శక్తివంతమైన తుఫాను గంటకు 140 మైళ్ల వేగంతో శనివారం ఈ ప్రాంతాన్ని తాకి బలహీనమైన, పేద ప్రాంతాలపై విరుచుకుపడింది. ఈ తుపాను వల్ల హిందూ మహాసముద్రంలో మడగాస్కర్, మొజాంబిక్ తీరాల మధ్య ఉన్న ఈ ద్వీపం లో విద్యుత్తు లేక అంధకారం నెలకొంది. ఇందువల్ల 20 మంది మరణించారని అధికారులు ధృవీకరించారు. స్థానిక అధికారులు బాధితుల సంఖ్య వందలు, వేల సంఖ్యలో ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ తుపాను బాధితుల గౌరవార్థం జాతీయ సంతాప దినాలను ప్రకటిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు.

NSD

NCERT MOU-PRADHAN

జాతీయ విద్యా, పరిశోదన, శిక్షణ మండలి NCERT తమ ప్రచురణలు దేశవ్యాప్తంగా సులభతరంగా లభించేందుకు E-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌తో అవగాహన ఒప్పందం (MOU) కుదుర్చుకుంది.. ఈ ఒప్పంద సంతకాల కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షత వహించారు, ముఖ్యంగా 2 టైర్, 3 టైర్ నగరాల్లోని విద్యార్థుల ఇంటికే NCERT పాఠ్యపుస్తకాలను అందించడంలో ఇది సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేస్తుందని, అధ్యాపకులు, విద్యార్థులు ఇద్దరినీ శక్తివంతం

చేస్తుందని మంత్రి తెలిపారు. ఎన్‌సీఈఆర్‌టీ దేశానికే గర్వకారణమని, దేశ విద్యారంగానికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు.

NSD

LS - DEMANDS OF GRANTS

2024-2025కి సంబంధించి మొదటి విడత - గ్రాంట్ల కోసం అనుబంధ డిమాండ్‌లపై లోక్ సభ నిన్న చర్చను చేపట్టింది. 87 వేల 762 కోట్ల రూపాయలకు పైగా స్థూల అదనపు ఖర్చు చేయడానికి ప్రభుత్వం పార్లమెంటు ఆమోదం కోరింది. వీటిలో రుణాలు, వడ్డీ చెల్లింపుల లాంటి వాటి కోసం మొత్తం 44 వేల 142 కోట్ల రూపాయల నికర నగదు వ్యయం ఉంది.

NSD

VISHNU **NP-II**
16.12.2024

CYCLONE CHIDO

In the French island territory of Mayotte, hundreds are feared dead as Cyclone Chido caused widespread devastation. The powerful Category 4 storm, with winds reaching 140 mile per hour, struck the region on Saturday, tearing through its poorest areas. The island, located between Madagascar and the Mozambique coast in the Indian Ocean, has been left without power since the cyclone made landfall.

While officials have confirmed 20 deaths, local authorities stated that the number of victims could be hundreds or even thousands. French President Emmanuel Macron said he will declare a national mourning period.

Mayotte, France's poorest department and the poorest territory in the European Union, is a hotspot for economic migration due to its better standard of living and the French welfare system, drawing people from neighboring countries like Comoros and Somalia.

<><><> VARIOUS SOURCES/0251 HRS

TRIPTI MP-I
17.12.24
PREZ- TELANGANA AND AP

President Droupadi Murmu will embark on a five-day visit to Andhra Pradesh and Telangana from today. During her Andhra Pradesh visit, the President will attend the convocation ceremony of AIIMS Mangalagiri and lay the foundation stone of various initiatives at Rashtrapati Nilayam in Secunderabad. The President will also present the President's colours to the College of Defence Management, Secunderabad. The President will also host a Home Reception at Rashtrapati Nilayam for the dignitaries of the State, leading citizens and academicians.

<><><>SUMIT/0525

SANJIO : PAWAN EPP 16.12.2024
LS- EPFO

The Centre today informed that to boost the economy and increase employment generation the government has announced an Employment Linked incentive scheme in the union budget in 2024-25.

Replying to a question in Lok Sabha, Labour and Employment Minister Dr. Mansukh Mandaviya said that during the period 2024-25 so far more than 61 lakh new subscribers have been added to the Employment Provident Fund Organisation (EPFO).

He said since 2020-21 there has been a consistent addition of over one crore new subscribers in EPFO year on year. The minister said it shows a robust growth in new EPF subscribers.

<><><> PARLIAMENT TEAM/1930 HRS

TRIPTI::ANJALI MP-I
17.12.24

REV. PM-JAIPUR

Prime Minister Narendra Modi will participate in a programme in Jaipur today to mark the completion of one year of the current Government of Rajasthan. He will inaugurate and lay the foundation stone of 24 projects related to Energy, Road, Railways and Water worth **over 46 thousand 300 crore rupees**. He will also address a public meeting on the occasion. Chief Ministers of Rajasthan and Madhya Pradesh and some Union Ministers will also be present in the function. More details on the projects to be launched today from our Jaipur correspondent:

<><><>JITENDRA DWIVEDI,JAIPUR,MAIL,0505

VISHNU NP-I

16.12.2024

BILLS- ONE NATION ONE ELECTION

Two bills related to One Nation, One Election are scheduled to be introduced in the Lok Sabha tomorrow. Union Law Minister Arjun Ram Meghwal will introduce the Constitution (129th Amendment) Bill and the Union Territories Laws (Amendment) Bill in the Lower House. The two bills have been listed in the business of the House.

Recently, the government has accepted the recommendations of the High Level Committee constituted for exploring the idea of One Nation, One Election in the country. The committee under the chairmanship of former President Ram Nath Kovind held extensive deliberations with stakeholders, including political parties and experts. Once, the legislation will become Act, it will be implemented in two phases. In the first phase, Lok Sabha and Assembly elections will be held simultaneously, while local bodies elections like panchayats to be conducted within 100 days of General elections.

Meanwhile, BJP has issued a three line whip to all its Members of Lok Sabha to present in the lower house tomorrow.

<><>RAHISUDDIEN/DIWAKER/2239

TRIPTI MP-I

17.12.2024

PRESIDENT- BANQUET SL PREZ

President Droupadi Murmu hosted a banquet in the honour of Sri Lankan President Anura Kumara Disanayaka at Rashtrapati Bhavan last evening. Welcoming the visiting dignitary and his delegation to Rashtrapati Bhavan, the President congratulated him for his victory in the recent

elections in Sri Lanka.

President Murmu said, Sri Lanka is an important part of India's 'Neighbourhood First' policy and SAGAR Vision. She added that as a close and trusted partner, India would continue to support the Sri Lankan Government's efforts for the sustainable economic development of Sri Lanka.

The President also said that India's comprehensive development assistance partnership with Sri Lanka is based on Sri Lanka's priorities and needs. The President expressed confidence that India's investment-led growth will assist Sri Lanka in its economic recovery and stability. President Murmu also recalled that historical ties between both nation's peoples are a fundamental and cherished element of two country's bilateral cooperation. Both leaders expressed confidence that this visit will provide momentum for taking the bilateral ties forward, for the peace and prosperity of the people of both countries.

<><><> CB/RAHISUDDIEN/0443

SANJIO EP-I

16.12.2024

JITENDRA SINGH-SHRI

Science and Technology Minister Dr. Jitendra Singh said that the fusion of traditional knowledge with modern technology could give India an advantage over others. He said this while addressing a gathering at the celebration of five years of the Science and Heritage Research Initiative (SHRI) in New Delhi today. Dr. Singh noted the government's work in digitalizing traditional knowledge under the Traditional Knowledge Digital Library, making it accessible for global research while ensuring its protection from misuse. He also highlighted the need to integrate scientific innovation with livelihood opportunities, particularly through traditional crafts and skills.

Speaking to media, the Minister said that the country needs to excel in what other countries are doing but India also needs to be master in the exclusive domains.

[BYTE JITENDRA SINGH]

https://x.com/ANI/status/1868616071219171575

<><><>SUMIT/1943HRS

SANJIO EP-I

16.12.2024

NCERT MOU-PRADHAN

National Council of Educational Research and Training- NCERT today signed a Memorandum of Understanding (MoU) with an E-Commerce platform to ensure the affordable and seamless availability of NCERT publications across the country. Education Minister Dharmendra Pradhan presided over the signing and stated that this will help in delivering NCERT textbooks to learners' doorstep, especially in Tier 2 and Tier 3 cities. Mr. Pradhan emphasized initiatives like the NISHTHA teachers' training modules and experiential learning centers by private companies. This will strengthen the capacities of teachers and empower both educators and students. He highlighted that NCERT is the country's pride and a cornerstone of the nation's education. He underlined NCERT's responsibility to prepare the country's new generation and those in other emerging economies for 21st-century education and learning.

<><><>SUMIT/2036HRS

VISHNU::KAMAL NP-I

16.12.2024

AP-AMARAVATI DEVELOPMENT

The Andhra Pradesh Capital Region Development Authority (CRDA), chaired by Chief Minister N. Chandrababu Naidu, has approved 24 thousand 276 crore rupees for key infrastructure and iconic projects in Amaravati during its 43rd authority meeting today.

Speaking to the media, Municipal and Urban Development Minister P. Narayana stated that the Assembly building will be constructed on 103 acres, with a height of 250 meters and a total area of 11.22 lakh square feet. The High Court building, spread over 42 acres, will cover 20.32 lakh square feet, stand 55 meters tall, and will be built at a cost of 1,048 crore rupees. The General Administration Department tower will be a 47-floor structure, spanning 17.03 lakh square feet. Additionally, 9,699 crore rupees has been allocated for developing 579.5 kilometers of roads, 7,794 crore rupees for trunk roads, and 318 crore rupees for sewage treatment plants.

Minister Narayana assured that tenders would be called by next week, with most processes expected to be completed by January. He reaffirmed the government's commitment to finishing Amaravati's construction within three years, aiming to position it among the world's top five capital cities.

<><><> Allu Murali/ Vijayawada/ Mail/0048 HRS

VISHNU::KAMAL NP-I
16.12.2024

INDIA CHINA SPECIAL REPRESENTATIVE MEETING

National Security Advisor and India's Special Representative SR on the India-China boundary question Ajit Doval will hold the 23rd meeting of the SRs in Beijing on Wednesday with his Chinese counterpart and Member of the Political Bureau of the Communist Party of China Central Committee and Minister of Foreign Affairs of China Wang Yi. Ministry of External Affairs said, as agreed during the meeting of the two leaders in Kazan on 23rd October this year, the two Special Representatives will discuss the management of peace and tranquility in the border areas and explore a fair, reasonable and mutually acceptable solution to the boundary question.

<><><> ANUPAM MISHRA/2349 HRS